ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త

మంగళవారం 14, నవంబర్ 2023 8 పేజీలు





# ఎన్నికల్లో ప్రజలే.. గెలవాలి

పార్టీల వైఖరిపై ఓటరు పరిణితితో ఆలోచించాలి

దళిత బంధు పైలట్ ప్రాజెక్టు పినపాక నుండే ప్రారంభిస్తాం

ధరణి ఎత్తివేయడం అంటే రైతును బంగాళాఖాతంలో వేయడమే

విజ్ఞతతో ఓటు వేయండి

పినపాక నియోజకవర్గం ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్

పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, నవంబర్ 13 ః

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు రావడం పోవడం సహజమైన ప్రక్రియే అని, ఎన్నికలు వస్తే గెలవాల్సింది నాయకులు కాదు ప్రజలే గెలవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల హక్కుల సాధన కోసమే ఏర్పడిన తెలంగాణలో వాటి సాధనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటికే సఫలమైందని, పార్టీల వైఖరి గ్రహించి ప్రజలు ఓటు హక్కు వినియోగించుకోవాలని కేసీఆర్ పిలుపు ఇచ్చారు. ఈ నెల 30 తెలంగాణ శాసన సభకు జరగనున్న ఎన్నికలు పురస్కరించుకుని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మలివిడిత ప్రచారం

2వ పేజీలో...







## బిఆర్ఎస్ వస్తేనే రైతుబంధు

ధరణి రద్దు చేస్తామంటున్న కాంగ్రెస్‌ని తిప్పికొట్టండి

తెలంగాణాకి చిచ్చుపెట్టిందే ఈ పార్టీ

సెంట్రల్ లైటింగ్‌తో వెలిగి పోతున్న అశ్వారావుపేట

దమ్మపేట సభలో సిఎం కెసీఆర్

## స్క్రూట్నీలో 16 నామినేషన్ల తిరస్కరణ

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 - ప్రభాతవార్త: జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగిన నామినేషన్లు ప్రక్రియ ముగింపు తదుపరి సోమవారం నిర్వహించిన పరిశీలనలో 16 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు.



16వ పేజీలో...



5వ పేజీలో...

## జిల్లాలో 14 మంది అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

-జిల్లాలో 133 మంది అభ్యర్థుల నామినేషన్లు ఓకే

-నేడు, రేపు విత్ డ్రాలకు అవకాశం : కలెక్టర్

ఖమ్మం, ప్రభాతవార్త

జిల్లాలో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియలో భాగంగా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెలిపారు. సోమ వారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాత్రికేయులతో నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు.

## ఆనందోత్సవాలతో.. దీపావళి సంబరాలు

-దీపాల శోభను సంతరించుకున్న ఊరూ వాడ

-బాణాసంచా కాల్చిన పిల్లలు, పెద్దలు

దీపావళి పర్వదిన వేడుకలను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఊరూ, వాడల్లో సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ప్రజలు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు బాణాసంచాలు కాల్చి ఆనందోత్సవాలతో దీపావళీ వేడుకలను జరుపుకున్నారు. గ్రామాల్లోని వీధులన్నీ పండుగ శోభను సంతరించుకున్నాయి.



16 లో..

## ఎన్నికల్లో ప్రజలే గెలవాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

ప్రారంభించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తొలి సభను దమ్మపేటలో నిర్వహించి నేరుగా బూర్గంపాడు మండలంలోని లక్ష్మీపురం గ్రామం వద్ద సోమవారం పినపాక, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపు కాంక్షిస్తూ ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచిన ప్రజల్లో ఇంకా ప్రజాస్వామ్య పరిణితి రాలేదని ఆవేధన వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ దిశగా ప్రజలు తమ వైఖరి మార్చుకోవాలన్నారు. ఈ నెల 30 తర్వాతే అసల సంగతి మొదలవుతుందని ఎన్నికల్లో పాల్గొంటున్న పార్టీల చరిత్ర చూసి వైఖరి గ్రహించి విచక్షణతో ఓటు వేయాలని కోరిన కేసీఆర్ వాస్తవాలు గమనించమంటూ హితబోధ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన తర్వాత నాటి కరెంటు సమస్యల పరిష్కారంతోపాటు వలసలు ఆపడంలోనూ రైతాంగాన్ని రక్షించుకోవడంలోనూ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టుకోగలిగామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన ప్రజల కళ్ల ముందే ఉందని బీఆర్ఎస్ హయాంలో సాగు, తాగు నీటి సమస్యల పరిష్కారంతోపాటు విద్య, వైద్యం, రహదారుల సమస్యలకు శాశ్వత పరిష్కారం దొరికిందన్నారు. ప్రధానంగా పూర్తి ఏజెన్సీ ప్రాంతాలైన పినపాక, భద్రాచలం నియోజకవర్గాల్లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేయడంతోపాటు ఉపాధి అవకాశాల మెరుగు కోసం పరిశ్రమల స్థాపనకు బీఆర్ఎస్ పాలనలో గట్టి కృషి జరిగిందన్నారు. సమైక్య వాదులు ఈ ప్రాంతానికి ఎప్పుడో రావాల్సిన థర్మల్ పవర్ స్టేషన్‌ను కుట్ర చేసి వీటీపీఎస్ పేరుతో ఆంధ్రకు తరలిస్తే అంతపెద్ద ప్రాజెక్టు కాకపోయినప్పటికీ ఈ ప్రాంత అవసరాలు తెలంగాణ కరెంటు కొరత దృష్టిలో ఉంచుకుని 1080 మెగావాట్ల బీటీపీఎస్ నిర్మించుకోవడం చాలా సంతోషంగా భావిస్తున్నానని ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ఏ దేశంలోనైనా ఆర్థిక వ్యవస్థను అత్యంత ప్రభావితం చేసే వ్యవసాయ రంగాన్ని స్థిరీకరణ చేయడంలో దేశం మొత్తంలోనే తెలంగాణ రాష్ట్రం పూర్తి సఫలీకృతమైందని ఆయన పేర్కొన్నారు. మొట్టమొదటి సారిగా దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రైతు బంధు ఏర్పాటు చేయడం ద్వారా రైతు ఆత్మహత్యల నివారణ సాధించగలిగామన్నారు. రైతు పండించిన ప్రతి గింజ కొనుగోలులో తెలంగాణ ప్రభుత్వం ఒక్కటే నష్టాన్ని భరించి రైతుకు న్యాయం చేస్తుందన్నారు. ఎద్దు, వ్యవసాయం పట్ల అవగాహన లేని కాంగ్రెస్ నేతలు భట్టి, రాహుల్ గాంధీలు వ్యవసాయానికి 5 గంటల కరెంటు చాలు అంటూ ప్రకటనలు చేయడం వారి అవివేకాన్ని తెలుపుతున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత భూయాజమాన్యపు హక్కులపై ప్రభుత్వ పెత్తనం తీసివేసి రైతుకే అన్ని హక్కులు ఇచ్చిన చరిత్ర బీఆర్ఎస్‌దే అన్నారు. గిరిజనులు అత్య ధికంగా ఉన్న పినపాక, భద్రాచలం నియోజ కవర్గాల్లో దళితుల సమస్యలు మరింత దుర్భ రంగా ఉన్నాయని ఆవేధన వ్యక్తం చేసిన ముఖ్య మంత్రి కేసీఆర్ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన ప్పటికీ దళిత సంక్షేమంలో మార్పులు రాక వారి బ్రతుకుల్లో నేటికీ మార్పులు రాలేదన్నారు. స్థానిక అభ్యర్థులు రేగా కాంతారావు, వెంకట్రా వ్‌ల అభ్యర్థన మేరకు దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రతి ఒక్క దళితుడికి పథకం ఏకకాలంలో అందించే ప్రక్రియకు ఈ ఎన్నికల వేధిక సాక్షిగా అమలు చేస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. వర్షాకాలం వస్తే మంచం పట్టిన మన్యం అనే పదానికి తావులేకుండా స్వచ్ఛమైన మంచినీటిని ఇంటింటికీ అందించే అవకాశం తనకివ్వడాన్ని అదృష్టంగా బావిస్తున్నా నని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మూడో సారి ఏర్పడిన వెంటనే భద్రాచలం, పినపాక నియోజకవర్గాల సమస్యల పరిష్కారం కోసం ఇక్కడే రెండు రోజులు బస చేసి భద్రాచలం దర్శనంతో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతానని ముఖ్య మంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. వరద కట్టల నిర్మాణం కోసం ఇప్పటికే ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పను లు ప్రారంభించే దిశగా నిధుల విడుదల జరుగు తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఏ ప్రభుత్వ పాలనలో లేని విధంగా మారుమూల ప్రాంతాల్లో కార్పోరేట్ వైద్యాన్ని పేదలకు అత్యంత చేరువకు తీసుకు వచ్చిన ఘనత బీఆర్ఎస్ పాలనకు దక్కుతుం దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు కర్కట దమనులు తయారయ్యారని బీఆర్ఎస్ అభ్య ర్థులను అసెంబ్లీ గేటు తాకనివ్వ మంటూ ప్రగ ల్భాలు పలుకు తున్నారని ఎద్దేవ చేసిన ఆయన ఓట్లు వేసి గెలిపించాల్సిన మీరు విజ్ఞతతో ఆలోచించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశా రు. ఈ ప్రజా ఆశీర్వాద సభలో ఖమ్మం, మహబూ బాబాద్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలో తు కవిత, రాజ్య సభ సభ్యులు బండి పార్థసా రధిరెడ్డి, ఎమ్మెల్యేలు వనమా వెంక టేశ్వరరావు, రేగా కాంతారావు, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రా చలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్ స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో కనివిని ఎరుగని అభివృద్ధి

**ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 13 ః**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పినపాక నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కనివిని ఎరుగని అభివృద్ధికి శ్రీకారం చుట్టారని వాటి ఫలితాలు ప్రజలు ఆస్వాధిస్తున్నారని పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. సోమవారం బూర్గంపాడు మండలం లక్ష్మీపురం వేదికగా జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్యే అభ్యర్థి రేగా ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యఅతిధిగా హాజరైన ఈ సభ వేదికపై కేసీఆర్ దృష్టికి పినపాక నియోజకవర్గ సమస్యలు ఏకరువు పెట్టిన రేగా రాబోయే రోజుల్లో ఈ ప్రాంతం అభివృద్ధి కోసం పలు ప్రతిపాదనలు చేశారు. ప్రధానంగా పినపాక నియోజకవర్గంలో రూ.30వేల కోట్లు అభివృద్ధి పనులు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని వాటికి కొనసాగింపుగా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలకు రూపకల్పన జరుగుతు ందన్నారు. పినపాక నియోజకవర్గంలో మణుగూరు ప్రాంతాన్ని ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేసి ప్రజా అవసరాలు తీర్చాలని ఆ దిశగా రాబోయే ప్రభుత్వం ప్రతిపాదనలు చేపట్టాలని అన్నారు. గోదావరి వరద ముంపు ప్రాంతాల పరిరక్షణ కోసం ఇప్పటికే ప్రతిపాదించిన వరద కట్టల నిర్మాణానికి రాబోయే రోజుల్లో అత్యధిక నిధులు విడుదల అయ్యేలా సమస్య శాశ్వత పరిష్కారం జరిగేలా పనులు కొనసాగేలా రాబోయే ప్రభుత్వ చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే ముంపుకు గురై ఇళ్లు కోల్పోయిన నిర్వాసితులకు శాశ్వత పరిష్కారం కింద పక్కా ఇళ్లు ఇచ్చే హామీ ముఖ్యమంత్రి పరిశీలిస్తామన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో భూములు లేని నిరుపేద గిరిజనులకు అసైన్డ్ పట్టాల పంపిణీ కోసం ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని ముఖ్యమంత్రిని కోరారు. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నత విద్యకు పెద్ద పీట వేసి పీజీ కళాశాల ఏర్పాటుకు చర్యలు చేపడతామని రేగా కాంతారావు పేర్కొన్నారు. ఈ ప్రజా ఆశీర్వాద సభలో ఖమ్మం, మహబూబాబాద్ ఎంపీలు నామా నాగేశ్వరరావు, మాలోతు కవిత, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, ఎమ్మెల్యేలు వనమా వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావ్‌లతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎర్రజెండాని కింద పడనీయం

**-నియోజకవర్గ సమావేశంలో నాయకుల ప్రతిజ్ఞ**

**-తుది శ్వాస వరకు ఎర్రజెండాతోనే**

**-పార్టీ బలోపేతానికి కృషి చేద్దాం**

**-పొత్తు ధర్మాన్ని పాటిద్దాం :సీపీఐ జాతీయ సమితి సభ్యులు భాగం**

**భద్రాచలం ప్రభాతవార్త:**

తుది శ్వాస వీడేంతవరకు ఎర్రజెండాతోనే ఉంటామని నియోజకవర్గ సమావేశంలో నాయకులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సోమవారం నూప పోతయ్య అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పాల్గొని మాట్లాడారు. గొంతులో ప్రాణం ఉన్నంత సేపు ఎర్రజెండా కింద పడ నీయమని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన అన్నారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు పొత్తు ధర్మాన్ని పాటించాలని ఆయన కోరారు. ఈ రాష్ట్రంలో బీఆర్ఎస్ చేస్తున్న అవినీతి అరాచక పాలనను, దేశంలో బీజేపీ చేస్తున్న మతోన్మాద శక్తులను ఓడించడానికి ఈ రాష్ట్రంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకోవడం జరిగిం దన్నారు. ఈ ఎన్నికలను ప్రామాణికంగా తీసుకొని దేశంలో బీజేపీని, రాష్ట్రంలో బీఆర్ఎస్‌లను సాగనంపేందుకు సిపిఐ పోరాటం ఉధృతంగా చేస్తున్నారు. అవసరానికి కమ్యూనిస్టులను వాడుకొని అవసరాలు తీరాక వదిలేసారని ఆయన మండిపడ్డారు. దేశ, రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు రావడం కోసం ఈ పొత్తు జరుగుతుందని, కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్య ర్థిగా సిపిఐ పార్టీకి కూనంనేని సాంబశివరావు పోటీలో ఉన్నారని, మన సమస్యల పట్ల అసెంబ్లీలో గొంతు వినిపించేందుకు మన నాయ కుడిని గెలిపించుకోవడం కోసం అక్కడ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఉం టుం దన్నారు. ఈ క్రమంలో భద్రాచలంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా పొదెం వీర య్యను గెలిపించేందుకు సిపిఐ ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు.

**-పార్టీ వీడడం బాధాకరం**

సిపిఐ సీనియర్ నాయకులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాం ప్రసాద్ పార్టీని వీడడం బాధాకరంగా ఉందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇటువంటి సందర్భంలో పార్టీ కార్యకర్తలకు అన్యాయం చేసి వెళ్ళటం బాధాకరమన్నారు.

**సొంత గూటికి చేరిన సిపిఐ నాయకులు, మాజీ సర్పంచ్ కొర్సా రమేష్**

మండల పరిధిలోని పెద్దార్లగూడెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కొరస రమేష్ సోమవారం జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరి వెంకటేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో తిరిగి పార్టీ కండువా కప్పుకున్నారు. ఇటీవల సిపిఐ పార్టీని వీడి భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న ఆయన సిపిఐ సిద్ధాంతాలకు దూరంగా ఉండలేక తిరిగి సొంత గూటికి చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాను కొందరి ప్రోద్బలంతో పార్టీ వీడే లాగా చేశారని, తొందరలోనే నాకు కనువిప్పయిందని తిరిగి సొంత పార్టీలోకి చేరటం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్యదర్శి తోట మల్లికార్జునరావు, ములు గు జిల్లా సమితి సభ్యులు నల్లబోయిన రవికుమార్, ఆసంటి ప్రసాద్, కిలిమి ఎల్లారెడ్డి, నోపా తిరుపతిరావు, పాల్వంచ రామారావు, నాని పల్లి భద్రం, ఉప్పులూరి వెంకట నర్స మ్మ, కనితి మంగమ్మ, కారం రమణమ్మ, బొల్లోజు వేణు, కరుణాకర్ రెడ్డి, తాటిపూడి రమేష్, ఎస్‌విఎస్ నాయు డు, మీసాల భాస్కరరావు, రాములు, గంగాధర్, మహేష్, కుమారి, అడ్డగర్ల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ వస్తేనే రైతుబంధు

**అశ్వారావుపేట/దమ్మపేట: ప్రభాతవార్త**

తిరిగి బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే రైతుబంధు అందుతుందని లేకపోతే.,మొత్తానికీ ఎసరొస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల.చంద్రశేఖరరావు అన్నారు. సోమవారం దమ్మపేటలో జరిగిన ప్రజాశీర్వాద సభలో ఆయన ప్రసంగించారు. ధరణి ని రద్దు చేస్తామని కాంగ్రెస్ బహిరంగంగానే చెబుతున్నదని, ఈ విధానం లేనప్పుడు నేరుగా డిబిటి (డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ ఫర్) ఏవిధంగా సాధ్యపడుతుందో రైతాంగమంతా ఒక్కసారి ఆలోచించాలని ఆయన అన్నారు. దీనివల్ల విఆర్ఓ ల దాష్టీకం నశించి, ఒకరి భూమిని మరొకరికి అడ్డగోలుగా బదలాయించే అవినీతి అంతరించిందన్నారు. దీన్నిబట్టి చూస్తే మనం ఇప్పటిదాకా దారిలో పెట్టుకున్న రెవెన్యూ వ్యవస్థని మళ్ళీ భ్రష్టుపట్టించి అవినీతికి బాటలు వేసేందుకు కాంగ్రెస్ తయారవుతున్నదని ముఖ్యమంత్రి అనుమానం వ్యక్తం చేశారు. రైతుబంధు పథకాన్ని వాళ్ళు ఎద్దేవా చేస్తున్నారని, ఇది నిరర్థకమని కూడా మాట్లాడే సాహసం చేస్తున్నారని, మరి ఇది అవసరంలేదా అని ఆహుతులను ప్రశ్నించారు. హైద్రాబాద్ స్టేట్ అలానే ఉంచి ఉంటే ఎంతో అభివృద్ధిని సాధించి ఉండేవారమని, ఆమాటకొస్తే పూర్వం తెలంగాణా భూభాగాన్ని ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్ దుర్మార్గులని దుయ్యబట్టారు. 1969 ఉద్యమంలో 400 మందిని పొట్టనపెట్టుకున్నది ఈ పాపాత్ములు కాదా అని నిగ్గదీశారు. సమైక్యపాలనలో మనకు ఎంత ద్రోహం చేశారోనంటూ వాటన్నింటినీ నెమరువేసుకున్నారు. నీళ్ళు-నిధులు-నియామకాలు వంటి అంశాలనుపునరుద్ఘటించారు. 14ఏళ్ళ తన సుదీర్ఘ పోరాట ఫలితంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వక తప్పింది కాదని, ప్రకటన చేసిన తరువాత కూడా సోనియా గాంధీ తప్పటడుగులు వేశారని విమర్శించారు. తన ప్రాణాన్ని ఫణంగా పెడితేనే ఇది సాకారమైందనే విషయాన్ని ప్రజలంతా ఎప్పుడూ మరచిపోరాదన్నారు. గడచిన పదేళ్ళలో మన రాష్ట్రాన్ని అన్నిరంగాలుగా అభివృద్ధి పథంలో నడిపామని, రైతులకు-గృహఅవసరాల వారికి కూడా 24గంటల నాణ్యతతో కూడిన విద్యుత్‌ని అందిస్తున్నామని, దీనివల్ల తరచూ అంతరాయాలు లేక సుఖపడుతున్నారన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా తెలియందికాని, కాంగ్రెస్ వాళ్ళొచ్చి దీన్ని 3గంటలకు తగ్గించేస్తే ఊరుకుందామా అని నిలదీశారు. మారుమూల గిరిజన గ్రామాలోని ప్రజల మంచినీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన మిషన్‌బగీరథ పథకం ద్వారా ఆరోగ్యకరమైన మంచినీరు సరఫరా జరుగుతున్నదని అన్నారు. మహబూబ్‌నగర్-మెదక్-నల్గొండ వంటి జిల్లాల నుంచి మునుపటి వలె ఇతర రాష్ట్రాలకు ఉపాధికోసం వలసలు పూర్తిగా ఆగిపోయినట్లు వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యవసాయ-మంచినీటి అవసరాలను తీర్చేందుకు డిజైన్ చేయబడిన "సీతారామలిఫ్ట్‌ఇరిగేషన్-సీతమ్మసాగర్" వంటి బృహత్తర ప్రాజెక్టులు సాకారం కాబోతున్నాయని, 70శాతానికి పైగా పనులు ఇప్పటికే పూర్తి అయ్యాయని ముఖ్యమంత్రి చెప్పారు. ఈరెండు జిల్లాల్లో సాగుకోసం ఒక్క అంగుళం కూడా వదలమని, సగటు రైతు కమతం స్థిరీకరించబడాలని ఆకాంక్షించారు. సాగునీటి పన్నును తొలగించి, నష్టమొచ్చినా ధాన్యం సేకరిస్తున్నామని, దేశంలోనే ఇంతటి ఉపకారం చేసే ప్రభుత్వం మరొకటి లేదన్నారు.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అదనంగా 47 గిరిజన గూడాలు బంజారా తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత తమదేనని, అశ్వారావుపేట పట్టణం ఈరోజున సెంట్రల్ లైటింగ్-డివైడర్లతో దేదీప్యమానంగా వెలిగిపోతున్న విషయాన్ని ప్రస్తావించారు. పేట నియోజకవర్గంలో 26వేల ఎకరాలకు పోడు పట్టాలిచ్చామని, వారందరికీ రైతుబంధు, పామాయిల్ అభివృద్ధిలో ప్రాధాన్యత కల్పిస్తున్నామని, అవసరం మేరకు అదనపు బోరుబావుల కోసం సబ్‌స్టేషను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. మెచ్చా.నాగేశ్వరరావు హైద్రాబాద్‌కి వస్తే రెండురోజులు కూడా ఉండరని, నియోజకవర్గానికి రాకపోతే నిద్రపట్టదని, నిరంతరం ఆయన ప్రజాసేవకోసమే పరితపిస్తారని, అలాంటి సౌమ్యుణ్ణి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉన్నదన్నారు. రాష్ట్రంలో మళ్ళీ తమ ప్రభుత్వమే వచ్చి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సభలో ఎంఎల్ఏ మెచ్చా.నాగేశ్వరరావు ప్రసంగించగా, ఎంపి నామానాగేశ్వరరావు, ఎంఎల్‌సి తాతా.మధు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారధిరెడ్డి, బొంతు రామమోహన్, సీనియర్ రాజకీయ నాయకులు దామెర కుమార మురళీ మహీపాల్, మాజీ ఎంఎల్ఏ తాటి.వెంకటేశ్వర్లు, ఎంపిపి జల్లిపల్లి.శ్రీరామమూర్తి, దమ్మపేట సహకారసంఘ అధ్యక్షులు రావు.జోగేశ్వరరావు, మాజీ జడ్‌పిటిసి జెకెవి రమణరావు, దారా,యుగంధర్, ఉపాధ్యాయుల సూర్యప్రకాష్, వగ్గెల పూజ, సున్నం నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎంలు తనిఖీ చేసిన ఎన్నికల అబ్జర్వర్




**సత్తుపల్లి,నవంబర్ 13, ప్రభాతవార్త:**
ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సత్తుపల్లి జ్యోతి నిలయంలో భద్రపరిచిన ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్‌ను ఎన్నికల జరనరల్ అబ్జర్వర్ సత్యేంద్ర సింగ్ ఐఎఎస్ సోమవారం పరిశీలించారు. స్థానిక జ్యోతి నియలంలో ఏర్పాటు చేసిన 613 ఈవిఎం బాక్స్‌లను అబ్జర్వర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట సత్తుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యోగీశ్వరరావు, కల్లూరు ఏసీపి బొజ్జా రామానుజం, ఆర్ఐలు నరేష్, జాన్‌మియా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో ఆరు నామినేషన్లు తిరస్కరణ



**సత్తుపల్లి,నవంబర్ 13, ప్రభాతవార్త:**
సత్తుపల్లి నియోజకవర్గంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 25 మంది అభ్యర్థులు 41 అప్లికేషన్లు దాఖలు చేశారు. ఈ అప్లికేషన్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి సోమవారం ఆయా రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో నామినేషన్లను పరిశీలిలన చేశారు. ఈ పరిశీలనలో 6 నామినేషన్లు సక్రమంగా లేవని తిరష్కరించారు. మిగతా 35 నామినేన్లు సక్రమంగా ఉన్నాయని ప్రకటించారు. ఈ నామినేషన్లు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా డా. మట్టా రాఘమయి దయానంద్, బీజేపీ పార్టీ అభ్యర్థిగా నంబూరి రామలింగేశ్వరరావు, సీపీఎం పార్టీ అభ్యర్థిగా మాచర్ల భారతి, పలు పార్టీలకు చెందినటువంటి 25 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసి ఉన్నారు. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు వ్యక్తులు నామినేషన్లు వేయడంతో ఇందులో ఒకరిని రిజెక్ట్ చేశారు. వారు కాంగ్రెస్ నుండి డా. మట్టా దయానంద్, కమ్యూనిస్టు పార్టీ నుండి కొలికిపోగు సర్వేశ్వరరావు, బిజేపీ నుండి నంబూరి శిరీష, ఫామ్ ఏ అండ్ బి సబ్మిట్ చేయనందుకు రిజక్ట్ చేసినట్లు రిటర్నింగ్ అధికారి తెలిపారు. నామినేషన్ల పరిశీలన అనంతరం 25 మంది వ్యక్తుల నామిషన్లు సక్రమంగా ఉన్నట్లు ప్రకటించారు. 15 వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం రంగంలో ఎంత మంది అ భ్యర్థులు ఉండేది, ఆయా అభ్యర్థులకు ఆయా పార్టీ గుర్తులను మరియు స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు అక్షర క్రమంలో కేటాయించనున్నారు. అబ్జర్వర్ పరిశీలించి అధికారులకు సూచనలు చేశారు. ఆయన వెంట సత్తుపల్లి ఎన్నికల రిటర్నింగ్ అధికారి అశోక్ చక్రవర్తి, కల్లూరు ఏసీపీ బొజ్జా రామానుజం, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి యోగీశ్వరరావు, కల్లూరు ఏసీపి బొజ్జా రామానుజం, ఆర్ఐలు నరేష్, జాన్‌మియా, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు




**కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:**
మండలంలో దీపావళి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి వేడుకలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్దలతో జరుపుకున్నారు. ఇండ్ల ముందు దీపాలను వెలిగించారు.ఆనందోత్సా హంతో కుటుంబ సభ్యులతో కలిసి టపాసులను కాల్చారు.గోపాలపురం హనుమాన్ ఆలయంలో దీపోత్స వం నిర్వహించారు.ఈ వేడుకల్లో మహంకాళి రామనరసింహం, విజయలక్ష్మీ,వినయ్,ప్రత్యూష,గాదె సత్యనారాయణ,నాగుబండి హనుమంతరావు,కోటగిరి రాము,యశ్విని,కేసగాని శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో నిత్యాభిషేకాలు

**కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:**



కామేపల్లి చారిత్రాత్మక శివాలయంలో కార్తీక మాసం సందర్భంగా మంగళవారం నుండి శివునికి నిత్యాభిషేకాలు నిర్వహిసున్నట్లు ఆలయ కమిటి చైర్మెన్ గొట్టుపర్తి శివాజీ సోమవారం తెలిపారు.బాలా త్రిపుర సుందరి ఇష్టకామేశ్వరి స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాభిషేకాల కార్యక్రమంలో భక్తులు,గ్రామస్తులువిరివిగా పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లును పూర్తి చేసిన్నట్లు తెలిపారు.కాగా కార్తీక మాసం సందర్భంగా ఆలయంను అన్ని రంగాల్లో ముస్తాబు చేసి విద్యుత్ దీపాలతో ముంచెత్తారు.పూర్తి వివరాలకు భక్తులు 9866218599ను సంప్రదించాలని ఆయన కోరారు.

## పుట్టిన రోజు వేడుకలకు హాజరైన సండ్ర

**పెనుబల్లి రూరల్, నవంబర్ 13, ప్రభాతవార్త:**
ప్రముఖ వ్యాపారవేత్త పర్సా రామకృష్ణ పుట్టిన వేడుకలు స్థానిక ఆర్‌కె పంక్షన్ హాలులో నిర్వహించగా, ఈ వేడుకలకు ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముఖ్య అతిధిగా హాజరై రామకృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసిన అనంతరం ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ రామకృష్ణకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, వ్యాపారపరంగానే కాకుండా, ప్రజా సేవకు కూడా ముందుకు వచ్చి మంచి నాయకుడిగా ఎదగాలని ఆయన ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు మందడపు అశోక్, వంగా గిరిజాపతి, మల్లెల శ్రీనివాసరావు, మల్లెల శ్రీనివాసరావు, వేముల బాబురావు, ఏటూరి నాగేశ్వరరావు, బొర్రా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్య

**పెనుబల్లి, నవంబర్ 13, ప్రభాతవార్త**
మనస్థాపానికి గురై విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడ్డ సంఘటన పెనుబల్లి మండలంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. టేకులపల్లి గ్రామానికి చెందిన చిలకా లక్ష్మయ్య కుమారుడు శివకృష్ణ ఏడవ తరగతి వరకు చదివి ఖాళీగా తిరుగుతున్నాడని బడికి వెళ్ళమని తల్లిదండ్రులు మందలించగా మనస్థాపానికి గురైన శివకృష్ణ ఈ నెల 10వ తేదీన పురుగుల మందు తాగి ఇంటి ముందు వాంతులు చేసుకుంటుండగా కుటుంబ సభ్యులు పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తుండగా చికిత్స పొందుతున్న శివకృష్ణ సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు డాక్టర్లు నిర్ధారించారని చిలకా లక్ష్మయ్య పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్ఐ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ ఇల్లందు రైతాంగ ద్రోహి



**ఇల్లందు,అర్బన్,నవంబర13, ప్రబాతవార్త:**
ఇల్లందు నియోజకవర్గ రైతాంగాన్ని బిఆర్ఎస్ ద్రోహం చేసేందిదని సీపీఎం రాష్ట్ర కార్యావర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ ఆరోపంచారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ,నియోజకవర్గం పరిదిలోని రైతాంగానికి సాగునీటి,ప్రజలకు తాగు నీటి అందించేలా రోళ్ళపాడు వద్ద నిర్మించే సీతారామా ప్రాజెక్టును రీ డిజైన్ పేరిట మరో ప్రాంతానికి తరలిస్తుంటే ఎమ్మెల్యే హరిప్రియ నోరుమోదపకుండా ఉండటం వెనక రాజకీయ, ఆర్థిక,వ్యక్తిగత స్వార్థపూర్తిమైన ప్రయోజనం ఉందన్నారు.2016లో స్వయంగా ముఖ్యమంత్రి కేసీఆర్‌శంఖస్థాపన చేస్తే దాని నిర్మాణానికి ఇక్క పైసా కేటాయించకపోగా ఆ ప్రాజెక్టు నిర్మాణాన్నే ప్రశ్నార్థకంలోకి నెట్టివేశారన్నారు. ఇల్లందు రైతాంగాన్నిఇంత ద్రోహం ఈ బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద్దపెట్టాలన్నారు.చరిత్ర కలిగిన సింగరేణి సంస్థను ప్రయివేట్ వ్యక్తలకు అప్పగించి సర్వనాశనం చేశారన్నారు. దేశం మొత్తం అభివృద్ధి బాటలో నడుస్తుంటే ఇల్లందు వెనకబడుతుందన్నారు.ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చిన అభివృద్ధి పేరిట పార్టీలు మారుతున్నరన్నారు. ఇల్లందు నియోజకవర్గ ప్రజలు,ఓటర్లుగత కొన్ని దశాబ్దాలుగా కమ్యూనిస్టులను అదరిస్తున్నరని అదే తరహాలో ఒకసారి సీపీఎం అభ్యర్థిగా మాకు అవకాశం ఇవ్వాలన్నారు.ఈ సమావేశంలో సీపీఎం నాయకులు రాజారావు,మండ రాజన్న,శ్రీనువాస్‌రావు,ఎస్ఏ నబి,ఆలేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

**మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త**
విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించే ఎఫ్ఎల్ఎన్ కార్యక్ర మాన్ని సమర్ధవంతంగా నిర్వహిం చాలని కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మందుల శ్రీరాములు అన్నారు. సోమవారం మండలంలోని పర్వతగిరి కాంప్లెక్స్ ఎంపిపిఎస్ దూదియాతండాను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఎఫ్ఎల్ఎన్ సంబందించిన రికార్డులను, విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించడం జరిగిందన్నారు.

## కామేపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**కామేపల్లి, ప్రభాతవార్త:**
కామేపల్లిలో ప్రధాని నరేంద్ర మోడీ భారీ ప్లెక్సీకి మండల బిజెపి ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు.ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిఉన్నామని అంతే కాకుండా ప్రత్యేక కమిటిని కూడా ఏర్పాటు చేస్తామని భారీ బహిరంగ సభలో రాష్ట్ర రాజధానిలో ప్రధాని స్పష్టం చేయడంతో పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆర్‌కెపురం ఎస్సీ కాలనీలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పుష్పంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు,రాష్ట్ర, జిల్లా నాయకులు భూక్యా శ్రీనునాయక్, పోలూరి రామచంద్రయ్య, మల్లెంపాటి బసవయ్య,రాయల రమణయ్య,కొమ్మినేని భద్రయ్య, కొమ్మినేని వీరయ్య తదితరులు పాల్గొన్నారు.


**FormatC-7**

Informationregardingindividualswithpendingcriminalcases,whohavebeenselectedascandidates,alongwiththereasonsforsuchs election,asalsoastowhyotherindividualswithoutcriminalantecedentscouldnotbeselectedascandidates.
(AsperttheCommission'sdirectionsissuedinpursuanceoftheOrderdated13.02.2020oftheHon'ble SupremeCourtincontemptpetition(C)no.2192of2018inWP(C)no.536of2011).

Name of the Political party: **GONDWANA DANDAKARANYA PARTY**
Name of the Election: **Telangana State Legislative Assembly**
Name of State: **Telangana.**
Name of the Constituency:**118 – Aswaraopeta (ST)**
Name of the candidate: **Ravi Uke**

| Sl.No. | | | |
|---|---|---|---|
| 1 | Criminalantecedents | | |
| | a. | Natureofthe offences | Criminal Offence |
| | b. | Caseno. | CC No.2225/2021, CC No.161/2022. |
| | c. | NameoftheCourt | Prl.Junior Civil Judge cum J.F.C.M-Kothagudem. |
| | d. | Whetherchargeshavebeenframedornot(Yes/No) | No |
| | e. | Dateofconviction,ifany | No |
| | f. | Detailsofpunishmentundergone,ifany | No |
| | g. | Anyotherinformationrequiredtobegiven | NIL |
| 2 | Thereasonsfortheselectionofthecandidate.Selectionshallbewithreferencetothequalifications,achievementsandmeritofthecandidate,and notmere"winnability"atthepolls. | | Heisawell-knownSocial Worker. False aligations to damages character. |
| 3 | Reasonsastowhyotherindividualswithoutcriminalantecedentscouldnot beselectedascandidates. | | He is well educated, has good reputation & fighting for upliftment of poor people. |

**S Venkateshwarlu,**
**General Secretary.**




## పర్ణశాలలో వైభవంగా దీపావళి పూజలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలోని శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో నరకచతుర్ధశి దీపావళి పండుగను వైభవంగా నిర్వహించారు. ఆదివారం తెల్లవారుజామున స్వామి వారికి సుప్రభాత సేవ, తిరువారాధన, విశ్వక్సేనపూజ, పుణ్యాహవచనం, స్వామి వారికి మంగళహారతులు, ఆరగింపు తదితర కార్యక్రమాలను నిర్వహించారు. దీపావళి పండుగ సందర్భంగా ఉత్సవ మూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు, నూతన పట్టు వస్త్రాల అలంకరణ నిర్వహించారు. పర్ణశాలకు వచ్చే భక్తులకు తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. సాయంత్రం 6 గంటలకు తిరువారాధన, తిరువీధి సేవా విశేష ప్రసాదం భక్తులకు అందించారు. ఆలయ అర్చకులు శేషం కిరణ్‌కుమారాచార్యులు, అమరవాది శ్రీకాంతాచార్యులు, ఆలయ సూపరింటెండెంట్ కిషోర్, ఇంచార్జ్ ప్రసాద్, ఆలయ సిబ్బంది రాము, శివ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ వారికి పంచామృతాభిషేకాలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



లక్ష్మీనగరం గ్రామంలోని వెలసి ఉన్న శ్రీకనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయంలో అమావాస్య సందర్భంగా అమ్మవారికి విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు రాజగోపాలచార్యులు ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. లక్ష్మీనగరం గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు శ్రీకనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## సాయి మందిరంలో భద్రాచలం ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో సోమవారం భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య సందర్శించారు. ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ, కోశాధికారి కుంచాల రమేష్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అర్చకులు అష్టోత్తర నామార్చిన ఆశీర్వచనం చేశారు. వీరితోపాటు భద్రాచలం కాంగ్రెస్ నాయకులు బాబా వారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా



తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## 17న ఉచిత నేత్రవైద్యశిభిరం

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**




భద్రాచలం పట్టణంలోని పాత ఎల్ఐసీ కార్యాలయం ఎదురుగా గల ఆల్‌పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో శరత్ మ్యాక్సీవిజన్ ఐ ఆసుపత్రి వైద్యులచే ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆల్ పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు సోమవారం ఒక పత్రికలో తెలియజేశారు. ఈ కేంద్రంలో ఉద్యోగులకు, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులకు కోల్‌మైన్స్ పెన్షనర్‌లకు హెల్త్ కార్డు కలిగిన వారందరూ అర్హులని, పరీక్షల అనంతరం శుక్లాలు కలిగిన వారిని ఆసుపత్రికి వారి వాహనంలో వరంగల్ తీసుకువెళ్ళి ఆపరేషన్ చేసి తిరిగి మన కార్యాలయం వద్ద దింపుతారని, వీరికి ఉచిత భోజన వసతి సౌకర్యం కల్పించి ఉచితంగా మందులు కూడా ఇస్తారని తెలియజేశారు. ఈ కేంద్రానికి వచ్చినప్పుడు తప్పనిసరిగా హెల్త్‌కార్డు తీసుకు రావాల్సి ఉంటుందని తెలియజేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో ఆల్‌పెన్షనర్స్ అసోయేషన్ భద్రాచలం ప్రధాన కార్యదర్శి కే.ఎల్ఎస్.వీ.ప్రసాద్, గౌరవ అధ్యక్షుడు వై.మంగయ్య, కోశాధికారి డీ.కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, టీ.శివప్రసాద్, కన్నయ్యలాల్, వీ.రాంబాబు, బీ.రాజు, ఐ.వీ.సత్యనారాయణ, ఎస్.రాజబాబు, సుబ్బయ్యచౌదరి, మాదిరెడ్డి రామ్మోహన్‌రావు, గోర్సా మురళీ కృష్ణ, చుక్కా రాంబాబు, యాటకాని సత్యనారాయణ, పాల్గొన్నారు.

## కెసీఆర్ సభకు భారీ బందోబస్తు

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ప్రచార కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సోమవారం బూర్గంపహాడ్ మండలం లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన సభకు జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విజయవంతం చేశారు. సాధారణ సభకు వచ్చే వాహనాల కారణంగా సాధారణ ప్రయాణికులను, వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మణుగూరు క్రాస్ నుండి మొరంపల్లి బంజారా వయా లక్ష్మిపురం మీదుగా అనుమతి నిలిపివేసి ప్రత్యామ్నాయ దారి: మణుగూరు నుండి కొత్తగూడెం వైపు వెళ్లేవారు మొండికుంట క్రాస్ మీదుగా మోతే, ఇరవైండి, సారపాక, బూర్గంపహాడ్ మీదుగా మొరంపల్లి బంజర మీదుగా కొత్తగూడెం వైపు వెళ్లే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నారు. కొత్తగూడెం వైపు నుండి ఇటువైపు వచ్చే వారు కూడా మొరంపల్లి బంజర, బూర్గంపహాడ్, సారపాక, మోతే, మొండికుంట వైపు వెళ్లేలా వాహనదారులను దారి మళ్ళించారు. భద్రాచలం నుండి కొత్తగూడెం వైపు వెళ్లేవారు సారపాక, వయా, బూర్గంపహాడ్‌ల మీదుగా వెళ్లేలా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి సామాన్యులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూశారు. మణుగూరు వైపు వెళ్లే వారు మో, ఇరవైండి, మొండికుంట క్రాస్‌ల మీదుగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. మీటింగ్‌కు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. గుండాల, ఆళ్లపల్లి మండలాల నుంచి, బూర్గంపహాడ్ మండలం పినపాక బట్టి నగర్ వైపు నుండి వచ్చే ప్రజలు మొరంపల్లి బంజర మీదుగా లక్ష్మీపురంకు సభకు మూడు గంటల ముందు మాత్రమే ఈ దారి అనుమతించారు. ఆ తర్వాత వచ్చేవారు వయా సంజీవరెడ్డి పాలెం మీదుగా లక్ష్మీపురం(జీ పార్కింగ్ ప్లేస్) మీటింగ్‌కి హాజరయ్యారు. బూర్గంపహాడ్, సంజీవరెడ్డి పాలెం, రెడ్డిపాలెం ప్రజలు, రెడ్డిపాలెం, సంజీవరెడ్డి పాలెం మీదుగా లక్ష్మీపురం మీటింగ్ సభకి వెనుక వైపు దారి నుండి చేరుకున్నారు.

## సాకేతపురిలో అన్న ప్రసాద వితరణ

**సారపాక ప్రభాతవార్త:**



సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య సందర్భంగా సోమవారం ఆశ్వీజమాసం చివర రోజు సాకేతపురి సారపాకలో 2016 నవంబర్ నెలలో లోక కళ్యాణార్థం అన్న సమారాధన(అన్నదాన) కార్యక్రమాన్ని పూజ్య శ్రీ త్రిశూలం స్వామి వారు ప్రారంభించారు. ఏడు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఎనిమిదవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా శ్రీ సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా, సత్సంగం నిర్వహించి అన్న ప్రసాద వితరణ సుమారు 300 మంది భక్తులకు చేయడం జరిగింది. ప్రతి మంగళవారం ఉదయమం, సాయంత్రం, హనుమాన్ చాలీసా, సత్సంగము సామూహిక హారతి, ప్రత్యేక పర్వదినాల్లో సేవా కార్యక్రమాలు, గత రెండు దశాబ్దాలుగా ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి ఆంజనేయ స్వామి సేవాసమితి, హనుమాన్ చాలీసా భక్త బృందం, ఎం.వి.సుబ్రహ్మణ్యం, సురేష్ బాబు, రాంప్రసాద్, నాగబాబు, గోవిందరెడ్డి, సతీష్, రామ్మోహన్ రావు, హనుమంతరావు, గోవర్ధన్, మహిళా భక్తులు శిరీష, శృతి, ప్రమీల, నాగమణి, అనూష, సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌కి పుష్పగుచ్చం అందించి ఘన స్వాగతం పలికిన జడ్పీటిసి

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో లక్ష్మీపురం గ్రామంలో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సోమవారం సీఎం కేసీఆర్‌కు స్థానిక జడ్పీటిసి కామిరెడ్డి శ్రీలత పుష్పగుచ్చం అందించి ఘనంగా స్వాగతం పలుకుతూ అభినందనలు తెలిపారు. ప్రజా ఆశీర్వాద సభ విజయవంతం కావడంలో రేగా కాంతారావుకు నిత్యం అండగా ఉంటూ జెడ్పీటిసి ఆమె భర్త రామ కొండారెడ్డి కృషి చేశారు. స్థానిక మండల నాయకులతో, కార్యకర్తలు నిత్యం మమేకమవుతూ అన్ని గ్రామాల ప్రజాప్రతినిధులను, నాయకులను, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ మండలంలో సభ విజయవంతం చేశారు. సభ ఏర్పాట్లను నిత్యం పరిశీలిస్తూ కాంతారావుకు వెన్నుదున్నుగా నిలిచారు. సభ ఏర్పాట్లలో కార్యకర్తలకు, అభిమానులకు, నాయకులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు.



# కార్మిక నేత బాసుదేవ్ ఆచార్య అనారోగ్యంతో మృతి

## - నివాళులర్పించిన సీఐటీయూ నాయకులు



కొత్తగూడెం, నవంబర్ 13 - ప్రభాతవార్త:

కార్మికోద్యమ నేత, సీఐటీయూ ఆలిండియా నాయకులు, ఆలిండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్‌అధ్యక్షుడు, మాజీ ఎంపీ కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్య (81) హైదరాబాద్‌లో అనారోగ్యంతో మృతి చెందారు. వారికి కుమారుడు వెంకట్, ఇదనదరు కుమార్తెలు జయశ్రీ, తనుశ్రీ ఉన్నారు. ఆయన సతీమణి రాజ్యలక్ష్మి ఆచార్య గత నెల అక్టోబర్ 10న అనారోగ్యంతో మరణించారు. బాసుదేవ్ ఆచార్య మృతికి సీఐటీయూ జిల్లా కమిటీ సంతాపాన్ని ప్రకటిసూనత వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేస్తుంది. ఈ మేరకు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్, అధ్యక్షుడు బ్రహ్మచారీలు ఒక ప్రకటన విడుదల చేశారు. కామ్రేడ్ వాసుదేవ ఆచార్య మృతి భారత కార్మికోద్యమానికి తీరని లోటని, బెంగాల్ ప్రజలు, కార్మికులు బాసుదాఅని ప్రేమగా పిలుచుకునే కామ్రేడ్ బాసుదేవ్ ఆచార్య 1942 జూలై 11న పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని పురిలియా జిల్లా బెరో గ్రామంలో జన్మించారు. బాసుదేవ్ ఆచార్య తన జీవితాంతం పేద ప్రజల అభ్యున్నతి కోసం పనిచేశారు. 1989 నుంచి 2014 వరకు ఏడుసార్లు పార్లమెంట్ మెంబర్‌గా ఎన్నికై దేశ ప్రజలకు, కార్మిక వర్గానికి సేవలందించారు. ఇందులో భాగంగా కొత్తగూడెంలో జరిగిన సంతాపసభలో సీఐటీయూ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.




# జిల్లాలో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ

## -జిల్లాలో 133 మంది అభ్యర్థుల నామినేషన్లు ఒకే

## -నేడు, రేపు విత్‌డ్రాలకు అవకాశం

ఖమ్మం, ప్రభాతవార్త

జిల్లాలో నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియలో భాగంగా ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ తెఇపారు. సోమవారం నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాత్రికేయులతో నామినేషన్ల స్క్రూటినీ ప్రక్రియపై జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో దాఖలైన నామినేషన్ల పరిశీలన (స్క్రూటిని) ప్రక్రియ సోమవారం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఐదు అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో మొత్తం 147 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయగా స్క్రూటినీలో 14 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరించబడ్డాయని తెలిపారు. 133 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే చెల్లుబాటు అయ్యాయని అన్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలో 36 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయని ఆయన తెలిపారు. పాలేరు నియోజకవర్గంలో 40 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఇద్దరి నామినేషన్లు తిరస్కరించబడ్డాయని అన్నారు. మధిర నియోజకవర్గంలో 17 మంది అభ్యర్థులవి చెల్లుబాటు కాగా, ఐదుగురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణ అయ్యాయని వివరించారు. వైరా నియోజకవర్గంలో 15 మంది అభ్యర్థుల నామినేషన్లు చెల్లుబాటు కాగా, ఒక అభ్యర్థి తిరస్కరణకు గురయ్యారని తెలిపారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 25 మంది అభ్యర్థుల నామపత్రాలు చెల్లుబాటు కాగా, ముగ్గురి నామినేషన్ తిరస్కరించబడ్డాయని ఆయన అన్నారు. స్క్రూటిని ప్రక్రియ ఎన్నికల సంఘం నియమించిన ఎన్నికల సాధారణ పరిశీలకులు, అభ్యర్థుల సమక్షంలో చేపట్టడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ నెల 15 వరకు అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఉంటుందని ఆయన అన్నారు. ఉపసంహరణ దరఖాస్తుపై అభ్యర్థి సంతకం ఉండాలని, అభ్యర్థి నేరుగా గాని, అభ్యర్థి ప్రతిపాదిత వ్యక్తి గాని అందజేయవచ్చని ఆయన అన్నారు. అదేరోజు సాదారణ ఎన్నికల పరిశీలకుల సమక్షంలో గుర్తుల కేటాయింపు జరుగుతుందని ఎన్నికల అధికారి అన్నారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను నామినేషన్‌పై మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు చేసిన ఆరోపణలపై కలెక్టర్‌ను విలేకరులు ప్రశ్నించగా చిన్న చిన్న అవరోధాలు పరిగణంలోకి తీసుకోవాల్సిన అవసరం లేదని, రిటర్నింగ్ అధికారి సక్రమంగానే మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్‌ను స్క్రూటిని చేసినట్లు తెలిపారు. పార్టీ పరంగా ఇచ్చే ఒరిజినల్ బీఫాంను సమర్పించాల్సి ఉంటుందని, ఇంటిపేరు లేదా ఇనిషియల్ ఏది వేసినా కూడా అభ్యంతరం ఉండదన్నారు. అవసరం లేని అంశాలు అవసరం లేదన్నారు. అభ్యంతరం ఉన్నట్లు భావిస్తే ఇతర మార్గాల ద్వారా న్యాయాన్ని పొందవచ్చని తెలిపారు. మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్‌ను ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు.

# రాష్ట్ర స్థాయి పోటీలకు ఏకలవ్య విద్యార్థులు

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 - ప్రభాతవార్త:

జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో సత్తాను చాటిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ స్వర్ణలత తెలిపారు. ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలో ప్రతిభను కనబరిచిన తమ పాఠశాల విద్యార్థులు గగనశ్రీ, దీక్షిత్‌లు నవంబర్ 16న ఎన్‌టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయినట్లు పేర్కొన్నారు. ఎంపికయిన విద్యార్థులను చిత్రలేఖన శిక్షకుడు రమేశ్, ఉపాధ్యాయులు గౌతమి, సునిల్, సూర్యనారాయణ అభినందించారు.

# ప్రమాదవశాత్తు రైలుకింద పడి వ్యక్తి మృతి

అశ్వాపురం,నవంబర్13,ప్రభాతవార్త.



ప్రమాదవశాత్తు రైలుకింద పడి వ్యక్తి మృతిచెందిన ఘటన సోమవారం ఉదయం మండలపరిధిలోని వెంకటాపురం సమీపంలో జరిగింది. మణుగూరు మండలం పగిడేరుకు చెందిన సున్నం పాపయ్య(35) సింగరేణి ఉద్యోగి వెంకటాపురంలోని బంధువుల ఇంటికివచ్చి ప్రమాదవశాత్తు రైలుకింద పడి మృతిచెందినట్లు మృతుడి బంధువులు తెలిపారు.

# మాజీ వైస్‌ఎంపీపీకి మాతృవియోగం

అశ్వాపురం,నవంబర్13,ప్రభాతవార్త.

మండల మాజీ వైస్‌ఎంపీపీ భూతం వెంకటేశ్వర్లు మాతృమూర్తి వెంకమ్మ సోమవారం ఉదయం అకాల మరణం చెందింది.ఆమె మరణవార్త తెలుసుకున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య,ఎంపీపీ ముత్తినేని సుజాత మృతురాలి పార్థివదేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబసభ్యులను ఓదార్చారు.మృతురాలి కుటుంబసభ్యులను పరామర్శించినవారిలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి బానోత్ సదర్‌లాల్ తాడబోయిన వెంకటేశ్వర్లు వలబోజు మురళీకృష్ణ మొరి వ్వేని చంద్రకళ ముత్తబోయిన వెంకటేశ్వర్లు కొర్లకుంట శ్రీను భూక్యా కాళిదాసు బొల్లం ఐలయ్య తదితరులున్నారు.



# ఘనంగా నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ 11వ వార్షికోత్సవ వేడుక

భద్రాచలం అర్బన్ ప్రభాతవార్త



పట్టణంలోని చరన రోడ్డులో గల నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆఫీస్ నందు సోమవారం వృద్ధులకు, దివ్యాంగులకు 11వ వార్షికోత్సవ సందర్భంగా బట్టల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఐటీసీ బిపిఎల్ కాంట్రాక్టర్ పాకాల దుర్గ ప్రసాద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పాకాల దుర్గప్రసాద్ మాట్లాడుతూ.. గత 11 సంవత్సరాల నుండి భద్రాచలంలో వృద్ధులను, దివ్యాంగులను చెరదిసి వారికి ఆసరాగా నిలిచి ఆదుకుంటున్న విషయం విధితమే అని, అంతేకాకుండా ఎన్నో సామాజిక కార్యక్రమాలలో భాగస్వామ్య భద్రాచలంఓల అనారోగ్యంతో ఉన్న వాళ్లకి ఆదరణ నోచుకునే వాళ్ళకి ఎంతోమందిని చేరదీసి వారికి అన్ని రకాలుగానూ నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అండగా నిలబడిందని కొనియాడారు. అందులో భాగంగా సోమవారం 100 మంది వృద్ధులకు, దివ్యాంగులకు బట్టల వితరణ అందజేసి సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచలంలో డాక్టర్ ఉదయ్, నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు భీమపాక పెదరాజు, రిటైర్డ్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ఈటే రాజేశ్వరరావు, వసంత, సంస్థ నిర్వాహకులు, కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, రాజేశ్వరరావు, పామరాజు తిరుమల రావు, కడాలి నాగరాజు, బిర్రు సుధాకర్, ధనలక్ష్మి, భీమపాక వెంకటరమణ, మండల రవికుమార్, వెంకటేశ్వరరావు, విశ్వేశ్వరరావు, ఈటి లక్ష్మి, సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి పట్టివేత

పినపాక, నవంబర్ 13, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఉప్పాక బ్రిడ్జి వద్ద ఎన్నికల నియమావళి తనిఖీల్లో భాగంగా సిఐ శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా రెండు ద్విచక్ర వాహనాలపై అనుమానాస్పదంగా ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులను విచారించారు. వారిని తనిఖీ చేయగా వారి నుంచి నిషేధిత గంజాయి గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టు సిఐ శివప్రసాద్ తెలిపారు. ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా సిఐ మాట్లాడుతూ ఈజీ మనీకి అలవాటు పడిన కొందరు యువకులు నిషేధిత గంజాయి స్మగ్గింగ్ చేయడం, తరలించడం లాంటి నేరాలకు పాల్పడుతూ తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. నిషేధిత గంజాయి, డ్రగ్స్‌లను స్మగ్గింగ్ చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతు ందని సిఐ హెచ్చరిం చారు. ఎస్ఐ సతీష్, హెడ్ కానిస్టేబుల్ దిలీప్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



## తండ్రికి తలకొరివి పెట్టిన తనయ

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*



తండ్రికి తనయ తల కొరివి పెట్టిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. రేగళ్ల రమేష్ (46) గుండెపోటుతో మృతి చెందాడు. మృతునికి ఇరువురు కుమార్తెలు, భార్య తిరపమ్మ ఉన్నారు. తన తండ్రికిపెద్ద కూతురు పూజ తలకొరివి పెట్టింది.

## భద్రయ్య కుటుంబానికి పరామర్శలు

*కామేపల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త:*

కామేపల్లికి చెందిన బండి భద్రయ్య కుటుంబ సభ్యులను డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ సోమవారం పరామర్శించారు. భద్రయ్య ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి పట్ల తీవ్ర సంతాపంను కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫత్తే అహ్మద్, దొడ్డిగర్ల సుందరం, బండి నరసింహారావు, దొడ్ల వేణు, చల్లా నాగేశ్వరావు, ముత్తిబోయిన రామూర్తి, అజ్మీర పాపియా తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు దుప్పట్లు, స్వీట్లు పంపిణీ

*కామేపల్లి, ప్రభాతవార్త:*

దీపావళి పండుగను పురస్కరించు కుని కార్మికుల కుటుంబాలకు ఆల్ఇండియా ఒజారా సేవా సంఘ్ తెలంగాణా రాష్ట్ర సాంస్కృతిక శాఖకార్యదర్శి, బంజారా సీనియర్ నాయకులు భట్టు రాంజీనాయక్ దుప్పట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబా లకు చెందిన వారికి వాటిని అందించి దాతృత్వాన్ని చాటుకున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా భావంను కలిగి ఉండి సేవా కార్యక్రమా లను నిర్వహించి ఆదుకోవాలని కోరారు. పేదరికంను నియంత్రించాలని, విద్యాభివృద్ధిని ప్రోత్సహించాలని కోరారు. భావి తరాల వారికి బాసటగా నిలవాలని పిలుపు నిచ్చారు.

## జాతీయస్థాయి బాస్కెట్‌బాల్‌కు శ్రీవేక్‌సిద్దార్థ ఎంపిక

### రాష్ట్రస్థాయిలో రెండు సిల్వర్ మెడల్ కైవసం

*గార్ల, నవంబర్13 ప్రభాతవార్త:*

ఈనెల 11, 12తేదీలలో మహబూబ్‌నగర్‌లో జరిగిన రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ ఎంపిక పోటీలో మహబూబాబాద్ జిల్లా గార్లమండల జీవంచిపల్లికి చెందిన స్థానిక బాస్కెట్ బాల్ అసోసియేషన్ నుండి ఉప్పరి శ్రీవేక్ సిద్దార్థ ఖమ్మంజిల్లా అండర్-19 సీనియర్ విభాగంనకు కెప్టెన్‌గా వ్యవహరిస్తు ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి బాస్కెట్‌బాల్‌కు ఎంపికైనట్లు గార్ల మండల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ కమిటి ఆదివారం తెలిపింది. అంతేకాకుండా అండర్-19 సీనియర్ భాస్కెట్‌బాల్ రాష్ట్రస్థాయి సెలక్షన్‌లో మహబూబాబాద్ జిల్లా రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ మెడల్ సాధించారని, వారిలో గార్ల బాస్కెట్‌బాల్ అసోసియేషన్ నుండి ఉప్పరి ధనుష్ సిద్దార్థ, ముంగి అదిత్‌రామ్ ఉన్నారని వారిని అభినందించారు. జిల్లాపరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ఆవరణంలో మరుగున పడిన మైదానంను విశ్రాంత పిఈటి వంగ రామన్నసార్, శిష్యుల బృందం, దాతల సహకారంతో తిరిగి పున:నిర్మాణం గావించి ఆసక్తికి కలిగిన వారికి తర్ఫీదు ఇవ్వగా వారు మండల, జిల్లా, రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి బాస్కెట్‌బాల్‌కు ఎంపిక కావడం గర్వంగా ఉందని అన్నారు. ఈసందర్భంగా జాతీయస్థాయికి ఎంపికైన శ్రీవేక్‌సిద్దార్థను అభినందిస్తు, సహకరించి, ప్రోత్సహించిన చిన్నారి తండ్రి ఉప్పరి శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.



## ఆటో యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

*కల్లూరు, నవంబర్ 13, ప్రభాతవార్త*



కల్లూరు టూ తిరువూరు ఆటో నూతన కమిటి అధ్యక్షులుగా మేడి కుటుంబరావు మూడో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో యూనియన్‌కి ఎల్లప్పుడూ ఋణపడి ఉండాలని, యూనియన్ కష్టాల్లో పాలు పంచుకుంటూ, యూనియన్‌కు ఏ సమస్య వచ్చినా పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్దామని, ఆటో యూనియన్ సభ్యులందరూ క్రమశిక్షణతో కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరిని డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఆటో పత్రాలు ఫోర్సులో ఉంచుకోవాలని, ప్రతి ఒక్కరికి సూచించారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ మిత్రులందరికీ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## నామినేషన్‌లు పరిశీలన

### ఇద్దరి నామినేషన్‌లు తిరస్కరణ



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త:*

అశ్వారావుపేట అసెంబ్లీ నియోజకవర్గ స్థానానికి గాను ఈనెల 30న జరుగు ఎన్నికలలో భాగంగా పలువురు అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేశారు. మొత్తం 23 మంది అభ్యర్థులకు గాను 35 నామినేషన్‌లు దాఖలయ్యాయి. కాగా సోమవారం స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్‌ల పరిశీలన ప్రక్రియ నిర్వహించారు. ఆర్‌ఓ పి రాంబాబు పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో అభ్యర్థులు పాల్గొనగా ఇద్దరికి సంబంధించిన నామినేషన్‌లను తిరస్కరించినట్లు ఆర్‌ఓ తెలిపారు. సిపిఎం పార్టీకి చెందిన గొగ్గల ఆదినారాయణ, బహుజన ముక్తి పార్టీకి చెందిన దారావత్ హణుమంతరావుల నామినేషన్‌లు తిరస్కరించినట్లు తెలిపారు. దీంతో అశ్వారావుపేట నియోజకవర్గ స్థానానికి గాను అర్హత కలిగిన అభ్యర్థుల నామినేషన్‌లు 21 ఉన్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఈనెల 15వ తేదీన నామినేషన్‌ల ఉపసంహరణ తదుపరి తుది జాబితా ప్రకటించనున్నట్లు ఆర్‌ఓ తెలిపారు.

## ఘనంగా దీపావళి వేడుకలు





*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త*

దీపావళి పర్వదిన వేడుకలను ఆదివారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని పలు దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు జరిపారు. వ్యాపారులు లక్ష్మిపూజలను ఘనంగా నిర్వహించారు. గృహాల్లో మహిళలు దీపాలు వెలిగించి ఆకర్షణీయమైన రూపాలతో ప్రదర్శింప చేశారు. వివిద రకాల పిండివంటలను తయారు చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టారు. సాయంత్రం చిన్నారులు, పెద్దలు వివిధ రకాల బాణసంచా సామగ్రి కాల్చుతూ పండుగ వేడుకను ఘనంగా జరుపుకున్నారు.

### దమ్మపేటలో...

దమ్మపేట మండలంలో దీపావళి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు జరిపి ఇంటి ఆవరణలను వివిధ రకాల దీపాళతో ఘనంగా అలంకరించారు. పట్టణ పరిధిలోని గాయత్రీ ఆశ్రమంలో దీపావళి పర్వదినాన్ని పురష్కరించుకొని గాయత్రీ అమ్మవారికి వివిధ రకాల తీపి పదార్ధాలతో అలంకరించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపారు. యువత పెద్ద ఎత్తున సాయంత్రం వివిధ రకాల బాణసంచా సామగ్రిని కాల్చుతూ సంతోషంగా గడిపారు.

**Format C-7**

**(for political parties to publish in the newspapers, social media platforms & website of the party)**

Information regarding individuals with pending criminal cases, who have been selected as candidates, along with the reasons for such selection, as also as to why other individuals without criminal antecedents could not be selected as candidates. (As per the Commission's directions issued in pursuance of the Order dated 13.02.2020 of the Hon'ble Supreme Court in contempt petition (C) no. CC-0000406/2023, C.No: CC-0000279/2019

Name of Political Party :**INDIAN NATIONAL CONGRESS**
Name of the Election : **GENERAL ELECTION TO LEGISLATIVE ASSEMBLY**
Name of State/UT : **TELANGANA STATE**
1) Name of the Constituency : **PINAPAKA**
Name of the candidate : PAYAM VENKATESWARLU

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| a | FIR No. with name and address of Police Station Concerned | 1)FIR NO-237/2023 of MANUGURU POLICE STATION 2)FIR NO-65/2018 ALLAPALLI POLICE STATION | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| b | Case No. with Nameof the Court | 2)C.No: CC-0000406/2023 JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MANUGURU 2) C.No: CC-0000279/2019 JUDICIAL FIRST CLASS MAGISTRRATE OF. YELLANDU | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| c | Section(s) of concerned Acts/Codes involved (give no. of the Section, e.g. Section.......of IPC,etc.). | 1)U/Sec. 143,186,341 r/w 149 IPC 2)U/Sec. 188,171(e) Act IPC. 34(a) of TS Excise Act | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| d | Brief description of offence | 1)Who obstructed the TSRTC buses unnecessarily and they were inconvenience to the passengers of the TSRTC and didn't listen to the complainant words when he was doing his duties 2) while bringing the IMFL liquor to Markode village on the complainant while conducting the Patrolling he caught the accused and conduct the Panchanama and seized | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| e | Whether charges have been framed (mention YES or NO) | NO | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| f | If answer against (e) above is YES, thengive the date on which charges were framed | NO | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |
| g | Whether any Appeal/ /Application for revision has been filed against proceedings (Mention YES or NO) | NO | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE | NOT APPLICABLE |

BOMMA RAMAKOTAIAH
NOTRY, MANUGURU, KOTHAGUDEM
APPOINTED BY Govt. of TS

# మధిరలో ప్రారంభమైన జాతీయస్థాయి మధిర బాలోత్సవ్-23

**-తెలుగురాష్ట్రాలనుండి పాల్గొన్న బాలకళాకారులు**

**-పోటాపోటీగా విద్యార్థుల నృత్య ప్రదర్శనలు**

**- ఉత్సవాలను ప్రారంభించిన మల్లునందిని, డిఇవో**



*మధిర, నవంబర్13(ప్రభాతవార్త*

మధిరకు చెందిన శ్రీరామభక్తసీతయ్య కళాపరిషత్ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మిపద్మావతిసమేత శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణమండపంలో రెండురోజులపాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి బాలోత్సవ్-24 పోటీలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు జరిగిన ఈ పోటీలకు రెండు తెలుగురాష్ట్రాల నలుమూలల నుంచి విద్యార్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా విద్యా శాఖాధికారి సోమశేఖరశర్మ, అమ్మఫౌండేషన్ ఛైర్‌పర్సన్ మల్లునందిని, జిల్లా సాంస్కృతిక విబాగం కన్వీనర్ పుతుంబాకశ్రీకృష్ణప్రసాద్, కార్యదర్శి బాబ్జి తదితరులు జ్యోతిప్రజల్వన చేసిన ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లునందిని, డిఇవో శర్మ వేర్వేరుగా మాట్లాడుతూ మధిర కళలకు పెట్టింది పేరని కళల కాణాచిగా గుర్తింపుపొందిన ఈప్రాంతంలో గడిచిన 25ఏళ్ళుగా కళాపరిషత్ బాధ్యులు విశ్రాంత బ్యాంక్‌మేనేజర్ బాబ్జి కుటుంబం భావితరాలకు కళలను వారసత్వంగా అందించేందుకు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాల నిర్వహణ వలన విద్యార్థుల్లో దాగి ఉన్న నటనా కౌశల్యాన్ని సృజనాత్మకతను వెలికితీసేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ ప్రాంతంలో ఇటువంటి కార్యక్రమాలు జరుపుకోవటం గ్రామీణ స్థాయిలో కళాకారులకు ప్రోత్సహించేందుకేనన్నారు. వారసత్వ సంపదగా వస్తున్న శాస్త్రీయ, జానపద, పౌరాణిక నృత్య. నాటకరంగాలను ప్రోత్సహించడానికి కళాపరిషత్ ప్రత్యేకంగా కృషిచేస్తున్నదన్నారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలు ప్రాంతాల నుండి పెద్దఎత్తున విద్యార్థినీ, విద్యార్థులు ఈకార్యక్రమంలో తమ ప్రదర్శనలు ఇచ్చేందుకు వస్తున్నారని నిర్వాహకులు బాబ్జి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంఇవో వై.ప్రభాకర్, మారోనిబాయి, మేఘాశ్యామ్ ,సోనీబాయి ,ఝాన్సీ బాయి, ఉమాప్రసన్న, న్యాయనిర్ణేతలు భుజంగరావు, గాదేసందీప్, కెఎల్‌బిరావు, మెహన్తుబాబు తదితరులు పాల్గొన్నారు. అలరించిన విద్యార్థుల నృత్యాలు : బాలోత్సవ్‌లో బాగంగా విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, జానపద నృత్యాలు గ్రూప్‌డ్యాన్స్‌లు అలరించాయి. ప్రదర్శనలిచ్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందచేసి నిర్వాహకులు అభినందించారు.

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు రావాలి

**-కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు**

**-జిల్లా వ్యాప్తంగా 168 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**-జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, జిల్లా వ్యాప్తంగా 168 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, అవసరం మేరకు మరిన్ని సెంటర్‌లను ఓపెన్ చేయుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రైతులు ఎఫ్క్యు నిబంధనల ప్రకారం నాణ్య మైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకు రావాలని 17శాతం తేమ ఉండేలా చూసుకోవాలని తాలు, రాళ్లు, మట్టి గుల్లలు లేకుండా చూసు కోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి రూ.2203/-, బి.గ్రేడ్ ధాన్యానికి రూ.2183/- ధర ప్రభుత్వం నిర్ణయించి ఒదని, రైతులు ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చేటప్పుడు వారివెంట పట్టా దారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకు రావాలని అన్నారు. వరిధాన్యం కొనుగోలులో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవక తవకలకు పాల్పడిన వారిపై తగు కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు.

# నామినేషన్ల స్క్రూటిని ప్రక్రియను పరిశీలించిన ఎస్.షణ్ముగ రాజన్

**సమస్యాత్మాక ప్రాంతాల్లో ఎన్నికలు సజావుగా జరగాలి**

**రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ బాషా షేక్**

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త*



గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఎన్నికల సాధారణంగా పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్ సోమవారం జిడబ్ల్యుఎంసిలోని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనసాగుతున్న నామినేషన్ల స్క్రూటీని ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిడ్ల్యుఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ల స్క్రూటీని నిర్వహిస్తున్నట్లు సాధారణ పరిశీలకులకు వివరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు మొత్తం 38 మంది కాగా దాఖలైన నామినేషన్లు మొత్తం 51గా అందులో సోమవారం రిటర్నింగ్ అధికారి నామినేషన్ల స్క్రూటి ప్రక్రియలో ఆమోదించిన నామినేషన్లు మొత్తం 31 తిరస్కరించబడిన నామినేషన్లు 06 గా అధికారులు తెలిపారు. అనంతరం వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్ఓ, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఎసిపి బోనాల కిషన్‌లతో సమావేశమై తూర్పు నియోజక వర్గంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న పటిష్ట చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్ఓ అనిస్ఉర్ రషీద్, అసిస్టెంట్ ఆర్ఓ ఇక్బాల్, ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ వివిధ రాజకీయ పార్టీల నామిని ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## మధిరలో 5నామినేషన్లు తిరస్కృతి

*మధిర,నవంబర్13(ప్రభాతవార్త*

మధిర శాసనసభా నియోజకవర్గం(ఎస్సీ114)కు దాఖలైన 22 నామినేషన్లలో 5 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు రిటర్నింగ్ అధికారి జి.గణేష్ తెలిపారు. బహుజన సమాజ్‌పార్టీ తరుపున నామినేషన్ దాఖలు చేసిన మండూరిశారద ఎ,బి ఫామ్‌లను నిబందనల మేరకు నింపకపోవడం కారణంగా తిరష్కరణకు గురైనట్లు తెలిపారు. అలాగే సిపిఎం పార్టీ నుండి నామినేషన్ వేసిన మద్దెలప్రభాకర్, దారెల్లిరమేష్(బిఎస్‌పి), తడికమల్ల నర్సింహారావు(స్వతంత్ర), గంధంపుల్లయ్య (స్వతంత్ర)ల నామినేషన్లు కూడా పలు అంశాలను పొందుపరచని కారణంగా నామినేషన్ల పరిశీలనలో ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు తిరష్కరించడం జరిగిందని ఆర్‌వో తెలిపారు. కాగా ఈనెల 15వరకు నామినేషన్ల ఉపసంహరణకు సమయం ఉండడంతో తుదిజాబితాను పూర్తిస్థాయిలో ఆరోజు విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## సీనియర్ తెదేపా నాయకుడు 'కిశోర్‌బాబు' మృతి

**-నివాళులర్పించిన డా.వాసిరెడ్డి,లింగాల,మల్లునందిని**

*మధిర,నవంబర్13(ప్రభాతవార్త*



మధిర మున్సిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామానికి చెందిన సీనియర్ తెలుగుదేశంపార్టీ నాయకుడు గ్రామమాజీసర్పంచ్ చేకూరికిశోర్‌బాబు(85) ఆదివారం రాత్రి ఆయన స్వగృహంలో తుదిశ్వాసవిడిచారు. ఈయన గడిచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాదపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈయన మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథంతో పాటు ఆపార్టీ జిల్లా ముఖ్యనేతలు మల్లాదిహనుమంతరావు తదితరులు, జిల్లా పరిషత్‌ఛైర్మన్ లింగాలకమల్‌రాజ్, బిఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్‌పార్టీకి చెందిన మల్లునందిని, సూరంశెట్టికిశోర్ తదితరులు ఆయన పార్థీవదేహాన్ని సందర్శించి నివాలులర్పించారు. కిశోర్‌బాబు మృతి తెదేపా పార్టీకి తీరని లోటని, ఆయన తుదిశ్వాసవరకు పార్టీకి విశ్వాసపాత్రునిగా పనిచేసారన్నారు. కిశోర్‌బాబు ఆయన కుమారుడు చేకూరిశేఖర్‌బాబు తెలుగుదేశం పార్టీ రాష్ట్రబాద్యునిగా ఉన్నారు. మృతుని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని వ్యక్తంచేసారు.

## స్క్రూటీలో తిరస్కరించిన నామినేషన్ల వివరాలు ఇవే

*కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 - ప్రభాతవార్త:*

ఎన్నికల ప్రక్రియలో భాగంగా నామినేషన్ల పర్వం ముగిసిన తర్వాత సోమవారం స్క్రూటీ జరిగింది. మొత్తం 136 మంది తమ నామినేషన్లు దాఖలు చేయగా అందులో 16 నామినేషన్లు సరైన పత్రాలు లేకపోవడం వల్ల తిరస్కరణకు గురయ్యాయి. వాటి వివరాలు ఇలా ఉన్నాయి.. పినపాక నియోజకవర్గంలో పొడియం జ్యోత్స్న (బీజేపీ), పాయం సింగరాజు (బీఎస్పీ), కుంజా సీతారాములు (స్వంతంత్ర అభ్యర్థి), ఇల్లెందు నియోజకవర్గంలో తిరస్కరణకు గురైనవి ఇస్లావత్ వినోద్ (వైటీపీ), కరపాటి గోపాలరావు (స్వతంత్ర), రవి గుగులోత్ (కాంగ్రెస్), విజయలక్ష్మీ బానోత్ (స్వతంత్ర), కొత్తగూడెం నియోజకవర్గంలో సామ శంకర్‌రెడ్డి (స్వతంత్ర), ప్రవీణ్‌కుమార్ ముత్యాల (వైటీపీ), అశ్వారావుపేటలో తిరస్కరణకు గురైనవి గొగ్గెల ఆదినారాయణ (సీపీఐ), ధరావత్ హనుమంతరావు (బీఎస్పీ), భద్రాచలం నియోజకవర్గంలో సీతమ్మ తెల్లం (బీఆర్ఎస్), కుంజా సంతోష్ కుమార్ (బీజేపీ), కొర్సా చల్లమ్మ (సీపీఐ), వీరభద్రం చీమల (ఆదాబ్ పార్టీ), రాజు బొర్రా (బీఎంపీ)ల నామినేషన్లు తిరస్కరించారు.

## నామినేషన్ పత్రాల పరిశీలన

*ములుగు, నవంబర్ 13, ప్రభాతవార్త :*



ములుగు నియోజకవరం (109) పరిధిలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఎన్నికల సాధారణ పరిశీలకులు నవిన్ బన్సల్ సోమవారం ఎమ్మెల్యే అభ్యర్థుల సమక్షంలో అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల నామినేషన్ పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ములుగు ఎన్నికల రిటర్నింగ్, ఐటిడిఏ పీఓ అంకిత్ పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి

**- ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్‌కిషోర్**

**కొత్తగూడెం, నవంబర్ 13 – ప్రభాతవార్త:**
ఎన్నికల సంఘ నియమావళి మేరకు పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్‌కిషోర్ అన్నారు. సోమవారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని 91 నుంచి 99, 153 నుంచి 167 పోలింగ్ కేంద్రాల్లో విస్తృత పర్యటనలు నిర్వహించి ఏర్పాట్లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.,.. పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్ల కోసం సురక్షిత మంచినీరు, మరుగుదొడ్లు, విద్యుత్, దివ్యాంగుల, వయోవృద్ధుల కోసం ర్యాంపులు, దివ్యాంగుల సహాయార్థం వీల్ చైర్లు సిద్ధంగా ఉంచాలని అన్నారు. నూతన ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై సులభంగా అర్థమయ్యే విధంగా ఈవీఎం వినియోగంపై విస్తృత ప్రచారం కలినపంచాలని అన్నారు. ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి జినుగు మరియన్న, డీటీ అంజద్ పాషా, బీఎల్‌వోలు పాల్గొన్నారు.





# ముగ్గురు అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

**- పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 13 :**
ఈ నెల 30న జరగనున్న తెలంగాణ శాసన సభ ఎన్నికలకు నామినేషన్లు వేసిన అభ్యర్థుల్లో పినపాక నియోజకవర్గానికి సంబంధించి ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు సోమవారం పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ తెలిపారు. ఈ నెల 10 నామినేషన్ల ప్రక్రియ పూర్తి కాగ మూడు రోజుల పాటు జరిగిన నామినేషన్ల పరిశీలన అనంతరం ముగ్గరు అభ్యర్థులకు సంబంధించి పలు అంశాలు ఎన్నికల నియమ నిబంధనలకు లోబడి లేవన్న కారణంతో తిరస్కరణ చేస్తున్నట్లుగా ఆర్వో తెలిపారు. సోమవారం వివిధ రాజకీయ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థుల సమక్షంలో జరిగిన పరిశీలన సమావేశంలో ఈ అంశాన్ని వారి సమక్షంలో ఆయన ధృవీకరించారు. పినపాక నియోజకవర్గం నుండి ఎన్నికల్లో పోటీ చేసేందుకు మొత్తంగా 25 మంది అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. వీరిలో ఇండిపెండెంట్లుగా నామినేషన్లు దాఖలు చేసిన పొడియం జోత్స్న, పాయం సింగరాజు, కుంజా సీతారాములు పేర్లు ఉన్నాయి. వీరిలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు అఫిడవిట్‌లో పేర్కొన్న పొడియం జోత్స్న ఏ, బీ ఫారంలు జత చేయకపోవడంతోపాటు ప్రతిపాదితుల వివరాలు సరిగా పొందుపరచకపోవడాన్ని కారణంగా స్వీకరించి ఇండిపెండెంట్ అభ్యర్థిగా గుర్తించి నామినేషన్ ఆర్వో తిరస్కరించారు. ఇదే ప్రక్రియలో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు నామినేషన్ వేసిన పాయం సింగరాజు కూడా సంబంధిత పత్రాల సమర్పణతోపాటు ప్రతిపాదితుల వివరాలు లేకపోయిన కారణంగా నామినేషన్ తిరస్కరణకు గురైంది. మూడో అభ్యర్థి కుంజా సీతారాములు ప్రతిపాదితుల వివరాలతోపాటు నామినేషన్ దాఖలకు సంబంధించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన నగదు డిపాజిట్ చెల్లించని కారణంగా అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు. మూడు నామినేషన్ల తిరస్కరణ అనంతరం పినపాక బరిలో మొత్తంగా 22 మంది అభ్యర్థులు ఉప సంహారణ గడువు ముగియకముందు పోటీలో ఉన్నట్లుగా ఆయన తెలిపారు.



## విలువిద్య జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన మమత

**కొత్తగూడెం స్పోర్ట్స్, నవంబర్ 13 – ప్రభాతవార్త:**
ఇటీవల మహబూబాబాద్ జిల్లా తొర్రూర్‌లో ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు జరిగిన రాష్ట్రస్థాయి విలువిద్య పోటీల్లో జిల్లా గండుగులపల్లి ఏకలవ్య పాఠశాల విద్యార్థిని మమత అండర్ 14 విభాగంలో రజత పతకం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఉమ్మడి జిల్లాలో వ్యక్తిగత పోటీల్లో దక్కిన మొట్టమొదటి పతకాన్ని సాధించిన మమతను అందుకు తగిన శిక్షణ ఇచ్చిన కోచ్ ప్రసాద్‌ను ఉమ్మడి జిల్లాల డీఈవోలు సోమశేఖరశర్మ, వెంకటేశ్వరచారీ అభినందించారు.

## స్క్రూట్నీలో 16 నామినేషన్ల తిరస్కరణ : కలెక్టర్



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 13 – ప్రభాతవార్త:**
జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ఈ నెల 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరిగిన నామినేషన్ల ప్రక్రియ ముగింపు తదుపరి సోమవారం నిర్వహించిన పరిశీలనలో 16 నామినేషన్లు తిరస్కరణకు గురైనట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు మొత్తం 136 మంది అభ్యర్థులు 211 సెట్లు నామినేషన్లు దాఖలు చేసినట్లు చెప్పారు. ఈ నెల 15వ తేదీన నామినేషన్లు ఉపసంహారణ ఉంటుందని, తదుపరి తుది జాబితాను ప్రకటించనున్నట్లు తెలిపారు.

| నియోజకవర్గం | దాఖలైనవి | తిరస్కరణకు గురైనవి | అర్హత కలిగినవి |
|---|---|---|---|
| 110 పినపాక | 25 | 03 | 22 |
| 111 ఇల్లెందు | 34 | 04 | 30 |
| 117 కొత్తగూడెం | 36 | 02 | 34 |
| 118 అశ్వారావుపేట | 23 | 02 | 21 |
| 119 భద్రాచలం | 18 | 05 | 13 |
| **మొత్తం** | **136** | **16** | **120** |

# ఆనందోత్సవాలతో దీపావళి సంబరాలు

**-దీపాల శోభను సంతరించుకున్న ఊరువాడ**

**-బాణాసంచా కాల్చిన పిల్లలు, పెద్దలు**

**ప్రభాతవార్త, ఖమ్మం**
దీపావళీ పర్వదిన వేడుకలను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఊరు, వాడ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు బాణాసంచాలు కాల్చి ఆనందోత్సవాలతో దీపావళీ వేడుకలను జరుపుకున్నారు. గ్రామాల్లోని వీధులన్ని దీపావళీ శోభను సంతరించుకున్నాయి. ప్రమిదల్లో వత్తులు వేసి నూనె పోసి దీపాలను వెలిగించి వీధుల్లో బాణాసంచాలను కాల్చారు. సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా పండుగను జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగ చతర్ధశి, అమవ్యాస రోజున వస్తాయి. దీపాల వరుసనే దీపావళీ అని అంటారు. హిందు సాంప్రదాయం ప్రకారం దీపానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దీపావళీ పండుగ రోజు అమవ్యాస చీకటిని తరిమివేసి ప్రశాంతమైన వెలుగును ప్రసాదిస్తుంది. దీపావళీ పండుగ అనగానే శ్రీకృష్ణుడు, సత్యభామ గుర్తుకు వస్తారు. శ్రీకృష్ణుడు సత్యభా మల చేత నరకాసురుడు



సంహరించబడ్డాడు. నరకాసురుని నుండి ఎంతోమంది విముక్తులైన నేపథ్యంలో దీపావళీని ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. అంతేకాకుండా లంకలో రావణాసురుడిని సంహరించిన రాముడు సీతతో కలిసి అయోధ్యకు వచ్చినప్పుడు కూడా ఆనందోత్సవాలతో ప్రజలు దీపావళీ పండుగను జరుపుకున్నారని పురాణాలు, ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. మహాలక్ష్మిని కూడా పూజిస్తారు. మహాలక్ష్మి అమవ్యాస రోజున జన్మించడంతో చీకటిపోయి వెలుగు ప్రసాదించబడిందని చెప్పుతుంటారు. అమవ్యాస రోజు లక్ష్మి పూజలు మొదలై లక్ష్మిదేవి దీపానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొంటారు. నరకాసురుడు సంహరించడంతో బాణాసంచాలు కాల్చుతారు. బాధలు అన్ని తొలగిపోవడంతో అందుకు నిదర్శనంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో బాణాసంచాలు కాల్చారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా టపాసుల మోత మోగింది. పిల్లలు, పెద్దలు వీధుల్లో టపాసులు



పేల్చుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఏడాది బాణాసంచాల ధరలు పెరిగినప్పటికి వెనుకాడకుండా కొనుగోలు చేసుకుని బాణాసంచాలు